# మీకు మీ కోవిడ్ వాక్సిన్ కార్డ్ వచ్చింది: ఇప్పుడు ఇక ఏమి చేయాలి




మీరు మీ కోవిడ్-19 వ్యాక్సిన్‌ను వేయించుకున్నప్పుడు, అందుకు రుజుమగా మీకు వ్యాక్సిన్ కార్డ్ లభిస్తుంది. దీనిని సురక్షితంగా ఉంచండి! దీనిని మీరు మీ క్రెడిట్ కార్డ్‌లు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాస్‌పోర్ట్‌లాగానే చూడండి. మీ కార్డ్ కేవలం షెడ్యూల్‌ను గుర్తుచేసేది మాత్రమే కాదు: ఇది మీకు ఆ తరువాతి కాలంలో ప్రయాణాలకు, కార్యక్రమాల ప్రవేశాలకు, తదుపరి బూస్టర్ డోస్‌లకు అవసరమయ్యే అధికారికమైన రికార్డ్ అమతుంది.

వాషింగ్టన్‌లోని చాలా వ్యాపార సంస్థలు **పూర్తి వ్యాక్సినేషన్ జరిగిందని ధృవీకరించే రుజుమను** చూపే వారికి డిస్కౌంట్‌లు, ఉచిత బహుమతులను లేదా కూర్చునే ఏర్పాట్లలో ప్రాధాన్యం వంటి ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. మీ వ్యాక్సిన్ కార్డ్‌ను సురక్షితంగా ఉంచుకోండి, తద్వారా మీరు ఈ ప్రత్యేక ఆఫర్ల ప్రయోజనాన్ని పొందవచ్చు.

## మీ వ్యాక్సిన్ కార్డ్‌తో వ్యవహరించేటప్పుడు మీరు దృష్టిలో ఉంచుకోవాలసిన కొన్ని ఉపయోగకరమైన సూచనలను ఇక్కడ ఇచ్చాము:



- **చేయండి చేయవద్దు:** మీ వ్యాక్సిన్ కార్డ్‌ను డోస్‌లకు మధ్య కాలంలోనూ, ఆ తరువాత కూడా ఉంచుకోండి.
- **చేయండి:** దాని డిజిటల్ కాపీని అందుబాటులో ఉంచుకోవడం కోసం మీ కార్డ్ ముందు, వెనుక భాగాల ఫోటోలను తీసుకుని ఉంచుకోండి. తరువాత సులుమగా దానిని తిరిగి కనుగొనడానికి వీలుగా మీకు మీరే దానిని ఇమెయిల్ చేసుకోవడం, ఆల్బమ్‌ను సృష్టించడం లేదా ఫోటోకు ట్యాగ్‌ను జోడించడం లాంటి వాటిని పరిశీలించండి.
- **చేయండి:** మీరు మీతోపాటూ దానిని తీసుకెళ్లాలనుకుంటే దాని ఫోటోకాపీని తీసుకువెళ్లండి.




- **చేయవద్దు:** దానిని పారేయవద్దు లేదా పోగొట్టుకోవద్దు!
- **చేయవద్దు:** మీ వాక్సినేషన్ కార్డ్‌ను చూపిస్తూ ఆన్‌లైన్‌లో మీ సెల్ఫీని పోస్ట్ చేయవద్దు. అందుకు బదులుగా మీ సెల్ఫీని తీసుకొని మా **డిజిటల్ స్టిక్కర్‌లను** వాడండి. వాటి కోసం #vaccinate-WA లేదా #wadohలను శోధించండి! @WADeptHealth అని ట్యాగ్ చేయాలని గుర్తుంచుకోండి.
- చేయవద్దు మీ అసలు కార్డ్‌ను లామినేట్ చేయవద్దు. మీతోపాటూ తీసుకువెళ్లడం కోసం లామినేట్ చేసిన ఫోటోకాపీని ఎంచుకోవచ్చు.




## Centers for Disease Control and Prevention (CDC, సిడిసి) వ్యాక్సిన్ కార్డ్ ఇకపై మీ వద్ద లేకుండా పోతే ఏం జరుగుతుంది?

మీరు మీ కార్డ్‌ను ఎక్కడో పెట్టి మరచిపోతే లేదా పోగొట్టుకుంటే, చింతించకండి! మీరు కోవిడ్-19 వ్యాక్సిన్‌ను వేయించుకున్నట్టుగా అధికారికమైన, ధృవీకరించిన రుజుమను ఉచితంగా ఆన్‌లైన్‌లో పొందవచ్చు. MyIR వెబ్‌సైట్, వాషింగ్టన్ రాష్ట్రానికి సంబంధించి వ్యాక్సిన్ వేయించుకున్నట్టు రుజుమను పొందటానికి ఉన్న అధికారికమైన రాష్ట్రస్థాయి మార్గం. మీ కాపీని పొందడం కోసం, www.MyIRmobile.com ను లేదా wa.MyIR.net ను సందర్శించి, ఉచితంగా సైన్ అప్ చేయండి. మీరు ఇప్పటికే MyIR ఖాతాను సెటప్ చేసుకుని ఉంటే, మీరు సర్వ సన్నద్ధమై ఉన్నారు!

* MyIR ద్వారా మీ రికార్డ్‌ల ధృవీకరణ తక్షణమే జరగకపోవచ్చునని, ప్రస్తుతం అది ఇంగ్లిష్ భాషలో మాత్రమే లభ్యమయ్యేలా పరిమితమై ఉన్నదని దృష్టిలో ఉంచుకోండి.

భాషాపరమైన సహాయం లేదా మీ రికార్డ్‌లను పొందడానికి అదనపు సహాయం కావాలంటే, మీరు వాషింగ్టన్ రాష్ట్ర Office of Immunization and Child Profile (ఆఫీస్ ఆఫ్ ఇమ్యునైజేషన్ అండ్ చైల్డ్ ప్రొఫైల్) కు ఆ కార్యాలయపు పనివేళలలో 360-236-3595కు కాల్ చేయడం లేదా waiisrecords@doh.wa.gov కు ఇమెయిల్ చేసి కాంటాక్ట్ చేయడం కూడా చేయవచ్చు.

Washington State Department of Health

DOH 348-809 May 2021 Telugu

ఈ డాక్యుమెంట్‌ను మరో ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టం అయ్యే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ చేయండి.